

చింతా స్వామి కుమార్తె వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

## వధూవరులకు ఎమ్మెల్యే పల్లా ఆశీర్వాదం

జనగామ, ఏప్రిల్ 20 (నమస్తే తెలంగాణ) : జనగామ పట్టణంలో ఆదివారం జరిగిన పలు వివాహా, శుభ కార్యాలకు స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజర య్యారు. సత్యసాయి గార్డెన్‌లో తెలంగాణ ఉద్యమకారుడు చింతా స్వామి, బీఆర్‌ఎస్ మహిళా నాయకురాలు దామెర మల్లికాంభ కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## పిడుగు పడి 500 కోళ్లు మృతి

బచ్చన్నపేట ఏప్రిల్ 20: కోళ్లఫారంపై పిడుగు పడి సుమారు 500 కోళ్లు మృతి చెందిన ఘటన మండలంలోని నక్కవానిగూడెంలో ఆదివారం చోటుచేసుకుంది. బాధితుడు సంజీవరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం .. శనివారం అర్ధరాత్రి ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. ఇదే సమయంలో పిడుగు పడడంతో కోళ్ల ఫారంలో సుమారు 500 కోళ్లు మృత్యువాత పడ్డాయని సంజీవరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. కోళ్లు మృతి చెందడంతో సుమారు రూ. 1.50 లక్షలు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన కోరారు.



ఖిలాషాపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

## సర్కారు స్కూళ్లను బలోపేతం చేయాలి

రఘునాథపల్లి, ఏప్రిల్ 20: సర్కారు స్కూళ్లను బలోపేతం చేయాలని, విద్యార్థు లకు మెరుగైన విద్య అందించాలని పలువురు కోరారు. మండలంలోని ఖిలాషాపురం ప్రాథమిక పాఠశాల (పెద్దమ్మ గుడి) ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆదివారం బడి బాట కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు శ్రీ ఆలేటి యాదవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వ హించారు. ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ మండల స్థాయిలో అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొని బహుమతులు సాధించారని తెలి పారు. విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు బృందం కలిసి ఒంటి మామిడి పల్లి పాఠశాల సందర్శించినట్లు వివరించారు. స్థానికులు ముందుకొచ్చి విద్యార్థుల అడ్మిషన్లు పెంచేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపా ధ్యాయులు రేణుక, రజిత.స్వాతి, లావణ్య, విద్యార్థుల తల్లిదండ్రులు చంద్రమోహన్, సిద్దన్న, నర్సింగం, మహేశ్, రాజమౌళి.నాగరాజు, రజిత, కోమల, హసీనా.రజిత, అంగన్‌వాడీ టీచర్లు రుషేంద్ర, రేణుక అంజలి, శ్రీవిద్య పాల్గొన్నారు



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కడియం, ఎంపీ కావ్య

## బీటీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే కడియం శంకుస్థాపన

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 20 : మండలంలోని తాటికొండ క్రాస్ రోడ్ నుంచి మల్లన్న గండి వరకు చేపట్టిన బీటీ రోడ్డు పనులకు, కొత్తపల్లిలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన గ్రంథాలయంకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కడియం కావ్య ఆదివారం శంకుస్థాపన చేశారు. స్టేషన్ ఘన్‌పూర్ జాతీయ రహదారి నుంచి తాటికొండ మీదుగా మల్లన్నగండి వరకు రూ.15 కోట్లతో 16 కిలోమీటర్ల రోడ్డు పనులకు వారు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తామని అన్నారు. వారం రోజుల్లో లబ్ధి దారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరవుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు, మార్కెట్ చైర్ పర్సన్ జూలుకుంట్ల లావణ్యా శిరీష్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నర్మద, పీఆర్ ఏఈ రామకృష్ణారావు, రాపోలు మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు చెవుల యాదగిరి, ముత్యంరెడ్డి, బూర నరెందర్, గోవిందు ఆనందం పాల్గొన్నారు.

## మత్స్య సొసైటీలకు నగదు అందించాలి

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 20 : ఉచిత చేప పిల్లల పంపిణీకి బదులు సొసైటీలకు మత్స్యశాఖ ద్వారా నగదు జమ చేయాలని మత్స్యకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మునిగెల రమేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డివిజన్ కేంద్రంలో ఆదివారం మండల సదస్సును మండల అధ్యక్షులు చొప్పరి భిక్ష పతి అధ్యక్షతన నిర్వహించారు. రమేశ్ మాట్లాడుతూ ఉచిత చేప పిల్లల పథకం నిరుపయోగంగా మారిందన్నారు. మత్స్యకారుల ను ఓటు బ్యాంకుగా కొన్ని రాజ కీయ పార్టీలు వాడుకుంటున్నా యన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జె ట్‌లో సరైన నిధులు కేటాయించ లేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గోనెల వెం కన్న, నాయకులు తోడెంగల ఐల య్య, అన్నెపు రాములు, పిట్టల స్వరూప, పిట్టల శ్రీనివాస్, లింగ నబోయిన కవిత, కోమల, నర సమ్మ, గోనెల చందు, ము నిగల కుమారస్వామి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE
★వరంగల్ హైవే రఘునాథ్‌పల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

## సజ్జ కూలి మేస్త్రీ మృతి

బచ్చన్నపేట ఏప్రిల్ 20 : ప్రమాదవశాత్తు స్లాబ్ సజ్జ కూల డంతో మేస్త్రీ అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మండలంలోని నాగరెడ్డిపల్లిలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఏపీలోని బాపట్ల జిల్లా బల్లెకుర్వ మండలం మల్లయ్యపాలెంకు చెందిన అచ్చి వెంకటేశ్వర్లు (61) కొద్దిరోజుల క్రితం ఉపాధి కోసం చేర్యాలకు వచ్చాడు. గంజి సుబ్బారావు వద్ద ఉంటూ మేస్త్రీ పనులు చేస్తున్నా డు. నాగరెడ్డిపల్లిలో కొత్తగా నిర్మి స్తున్న ఇంటివద్ద తొమ్మిది రోజుల క్రితం సజ్జ పోశారు. ఈ నేప థ్యంలో ఆదివారం సజ్జ సెంట్రిం గ్ బాక్స్‌లు తొలగిస్తుండగా ప్ర మాదవశాత్తు కూలి వెంకటేశ్వర్లు తీవ్రంగా గాయపడి మృతి చెందా డు. మృతుడి బంధువు తన్నీరు రాము ఫిర్యాదు మేరకు కేసు న మోదు చేసికొని దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై హమీద్ తెలిపారు,



కొడకండ్ల : వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతున్న సిందె రామోజీ



తరిగొప్పుల : రజతోత్సవ సభపై ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# రజతోత్సవ సభకు వెల్లువలా తరలిరావాలి

### గ్రామాల్లో ఇంటింటి ప్రచారంలో బీఆర్‌ఎస్ నేతలు

కొడకండ్ల, ఏప్రిల్ 20 : ఈ నెల 27న హను మకొండ జిల్లా ఎల్కతుర్తిలో జరిగే బీఆర్‌ఎస్ రజ తోత్సవ సభకు వెల్లువలా తరలిరావాలని బీఆర్ ఎస్ మండల అధ్యక్షుడు సిందే రామోజీ పిలుపు నిచ్చారు. ఆదివారం మండలంలోని ఏడునూ తుల, నర్సింగాపురం, రంగాపురం, రేగుల, కొడ కండ్ల గ్రామాల్లో రజతత్సోవ సభపై ప్రచారం నిర్వహిం చారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో ప్రజలు ఆగ్ర హంతో ఉన్నారని తెలిపారు. మళ్లీ బీఆర్‌ఎస్ అధికా రంలోకి రావాలని కోరుతున్నారని ఆయన వివరిం చారు. ఈ కార్యక్రమంలో జీసీసీ మాజీ చైర్మన్ గాంధీ నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ పేరం రాము, జక్కుల ప్రభాకర్, సోషల్‌మీడియా కో ఆర్డినేటర్ దేశ గాని సతీష్, భూక్యా మంగ్యానాయక్, ఎలికట్టే సోమ న్న, పనస రాజు, రణదీర్, దూదిగాని లింగయ్య, బాబర్ తదితరులు పాల్గొన్నారు.

**తరిగొప్పులలో..**

తరిగొప్పుల : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27న నిర్వహించే బీఆర్‌ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని కోరుతూ పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి నేతృ త్వంలో గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అంకు షాపూర్‌లో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడుతూ గ్రామాల నుంచి వేలాదిగా ప్రజలకు సభకు తరలించా లని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నూకల కృష్ణమూర్తి, మాజీ జడ్పీటీసీ ముద్దసాని ప ద్మజ వెంకట్‌రెడ్డి, అధికార ప్రతినిధి చిలువేరి లింగం, ఎడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ముక్కెర బుచ్చి రాజ్ యాదవ్, సొసైటీ డైరెక్టర్ నాగపురి కిషన్ గౌడ్, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు చెప్యాల రాజశేఖర్, నాయకులు గోలి సతీష్, పోగుల అశోక్ కుమార్, ఖాసీం, కుసుంభ రవి, నూకల భూపాల్‌రెడ్డి, పోగుల రామయ్య, బండారి మల్లయ్య, చిన్నమూర్తి ప్రభు దాస్, ముక్కెన నరేందర్, పైసా ప్రేమ్‌కుమార్, నాగ పురి రమేశ్, పోతారబోయిన మల్లేశ్, దూదటి కృష్ణ, ముక్కెర రామచంద్రం, వంగ మల్లయ్య, నారోజు బ్రహ్మాచారి, ముక్కెర రఘురాజ్, నాగపురి చంద్రమౌళి పాల్గొన్నారు.



పాలకుర్తి : విస్నూరులో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

**పాలకుర్తిలో..**

పాలకుర్తి : ఈ నెల 27వ తేదీన ఎల్క తుర్తిలో నిర్వహించే బీఆర్‌ఎస్ రజతోత్సవ సభకు బీఆర్‌ఎస్ శ్రేణులు, అభిమానులు, ఉద్యమకారులు వేలాదిగా తరలిరావాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ పుస్కూరి శ్రీనివాస్ రావు పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని విస్నూరు, చెన్నూరు, మంచుప్పలు, గుడికుంట తం డా, మైలారం, విష్ణుపురం కాలనీల్లో బీఆర్‌ఎస్ శ్రేణు లతో కలిసి రజతోత్సవ సభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిం చారు. 10 లక్షలతో మందితో పెద్ద ఎత్తున సభ జరు గుతుందన్నారు. ఈ సమావేశంలో బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, కటారి పాపా రావు, బానోత్ మహేందర్, నకీర్త యాకయ్య, మా టూరి యాకయ్య, రాజేంద్రచారి, బేజాడి సురేశ్, ఎం డీ నాసర్, కారుపోతుల వెంకటయ్య, వేణు, చంద్ర య్య, పుస్కూరి కళింగరావు, రాజేశ్వర్‌రావు, దొంత మల్ల గణేశ్, వాసురావు, పబ్బతిరెడ్డివెంకట్‌రెడ్డి, బోల గాల శ్రీనివాస్, వల్లపు రవి, రమేశ్‌రావు, గుగులోత్ లక్‌పతి పాల్గొన్నారు.

# ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుని సేవలందించాలి

### జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జనగామ, ఏప్రిల్ 20 (నమస్తే తెలంగాణ) : సమాజంలో వైద్యుల పాత్ర ఎంతో కీలకమైం దని, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడంతో పాటు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నా రు. శనివారం రాత్రి జిల్లా కేంద్రంలో ఇండి యన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జన గామ శాఖ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన డాక్టర్ జే బాలాజీ, నూతన కార్యవర్గంతో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ద్వారాకానా థరెడ్డి పదవీ ప్రమాణ స్వీకార ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రు నాయక్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తది తరులు పాల్గొనగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడారు. వైద్యం వ్యాపారంగా కాకుండా సేవాభావంతో ఉండా లని, ఆ మేరకు ఐఎంఏ పాలకవర్గం పనిచేయాని కోరారు. పవిత్రమైన, పని పరంగా సంతృప్తిని ఇచ్చే వైద్య రంగంలో చేరిన డాక్టర్లను అభినందించారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జిల్లాకో మెడికల్ కాలేజీ మంజూరు చేసిందన్నారు. జనగామలో జిల్లా ఆస్పత్రి సహా చంపక్‌హిల్స్ ఆస్పత్రి అభివృద్ధికి తాము చేసిన కృషి వల్లే ఇప్పుడు ప్రజలకు వైద్య సేవలందు తున్నాయని ఆయన చెప్పారు. ఈ కార్యక్ర మంలో ఐఎంఏ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ లవకుమార్‌రెడ్డి, డాక్టర్ జే వెంకటేశ్వర్లు, ఐఎంఏ రాష్ట్ర కోశాధికారి డాక్టర్ దయాల్ సింగ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మల్లికార్జు న్‌రావు, తక్షణ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ ఏ శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున లింగయ్య, డాక్టర్లు సీహెచ్ రాజమౌళి, లక్ష్మి నారాయణ నాయక్, సుగుణాకర్‌రాజు, రవీందర్ గౌడ్, గోపాల్ రెడ్డి, కల్నల్ భిక్షపతి, ఇన్నారెడ్డి, స్వప్న లింగమూర్తి, విజయలక్ష్మి, ప్రీతీ దయాల్, ఎల్ అశోక్, స్వప్న రాథోడ్, రంజిత్ కుమార్, విజ్ఞశ్రీ, ఏ శ్రీకాంత్, లయన్స్ పూర్వ జిల్లా గవర్నర్ కన్న పరశురాములు, శ్రీకాంత్ పాల్గొన్నారు.



ఐఎంఏ కార్యవర్గాన్ని సత్కరిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

## సీసీఐ పత్తి కొనుగోళ్లలో అక్రమాలపై నిగ్గుతేల్చాలి

జనగామ, ఏప్రిల్ 20 (నమస్తే తెలంగాణ) : జనగామ, కొడకండ్ల, స్టేషన్‌ఘనపూర్ వ్యవసాయ మార్కెట్ల పరిధిలోని సీసీఐ పత్తి కొనుగోళ్లలో జరిగిన అవినీతి వ్యవహారంలో జిల్లా అధికారుల నుంచి కింది స్థాయి సిబ్బంది పాత్రపై విజిలెన్స్ అధికారులు విచారణ జరిపి బాధ్యులైన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందునాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని మూడు మార్కెట్ల పరిధిలో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాల్లో దొంగ టీఆర్‌లతో కోట్ల రూపాయలు కొల్లగొట్టి సొమ్ము చేసుకున్న ప్రతి ఒక్కరి పాత్రను బయటపెట్టాలని అన్నారు. మూడు మార్కెట్ల పరిధిలో ఉన్న 15 పత్తి మిల్లుల్లో సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మార్కెటింగ్ శాఖ జిల్లాస్థాయి అధికారుల నుంచి కింది స్థాయి అధికారులు, సిబ్బంది వరకు ఆన్‌లైన్ తక్‌పట్టీ లను సంబంధంలేని వ్యక్తులపై టీఆర్ సృష్టించారని తెలి పారు. ఐడీ నంబర్లతో ప్రతి క్వింటాల్‌కు రూ.22 చొప్పున సుమారు రూ.1.20 కోట్లు చేతులు మారా యని ఆరోపించారు. ఆయా మార్కెట్ల పరిధిలో ఉన్న చిల్లర కాంటాల నిర్వాహకులతో మార్కెట్ పాలకవర్గం, అధికారులు కుమ్మక్కై ప్రతి చిల్లరకాంట నిర్వాహకుల నుంచి రూ.30వేలు అక్రమంగా వసూలుచేసి లైసెన్స్ లేని చిల్లర కాంటాల వారు కొన్న పత్తిని తప్పుడు పద్ధ తులలో టీఆర్ నెంబర్లు సృష్టించి సీసీఐ అధికారులకు లంచం ఇచ్చి కోట్లు దోచుకున్నారని అన్నారు. కాటన్ మిల్లు యజమానులు రైతుల వద్ద ప్రైవేటుగా తక్కువ ధరకు కొనుగోలు చేసిన పత్తిని తిరిగి దొడ్డిదారిన టీఆర్, ఐడీ నంబర్లు సృష్టించి సీసీఐకి అమ్మి సొమ్ము చేసుకు న్నారని అన్నారు. సీసీఐ పత్తి కొనుగోళ్లలో దాదాపు రూ.2 కోట్లు తప్పుడు పద్ధతులలో దొడ్డిదారిన చేతులు మారిన ఫలితంగా మార్కెట్ల ఆదాయానికి గండిపడింద న్నారు. లింగాలఘనపురం, రఘునాథపల్లి మండలాల్లో ఐదెకరాల చొప్పున భూమి సేకరించి రైతులు ధాన్యం ఆరబెట్టుకునేందుకు కల్లాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మార్కెట్‌కు వస్తున్న రైతులకు ఉచిత భోజన వసతి కల్పించి, మార్కెట్‌లో పనిచేస్తున్న కార్మి కులకు బీమా వర్తింప చేయాలని ఆయన కోరారు.

## తాన్యశ్రీకి గిన్నిస్ బుక్‌లో చోటు



పాలకుర్తి, ఏప్రిల్ 20: మండలంలోని తొర్రూరుకు చెందిన మడిపెల్లి వేణు-రజిత దంపతుల కుమార్తె తాన్యశ్రీ కూచిపూడి నాట్యంలో గిన్నిస్ బుక్‌లో చోటు సంపాదించింది. 7వ తరగతి చదువుతున్న తాన్యశ్రీ కూ చిపూడి నాట్యంలో గిన్నిస్‌బుక్‌లో చోటు సంపాదించుకోవడంపై గ్రామస్తులు అభినందించారు. తాన్యశ్రీ తండ్రి వేణు మాట్లాడుతూ స్వరూపిణి నృత్య కళా క్షేత్రం ఆధ్వర్యంలో 2025 గిన్నిస్ వరల్డ్ రికార్డు సక్సెస్ మీట్ కార్యక్రమంలో ఇటీవల నిర్మల్ పట్టణ కేంద్రంలో జరిగిన కార్యక్ర మంలో తాన్యశ్రీ కూచిపూడి నాట్యం ప్రదర్శిం చిందన్నారు. తాన్యశ్రీని తొర్రూరు మాజీ ఎంపీ టీసీ మడిపెల్లి కౌసల్య సోమయ్య, సర్పంచ్ నాయిని మల్లారెడ్డి, మడిపెల్లి దామోదర్ అభి నందించారు.



బొమ్మకూర్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్

నర్మెట, ఏప్రిల్ 20 : మండలంలోని శనివారం కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లో వడ్లు తడిసి ముద్దయిన నేపథ్యంలో రైతులు ఆందోళన చెందారు. ఈ క్రమంలో ఆదివారం వెల్దండ, కన్నెబో యినగూడెం , హన్మంతాపూర్, నర్మెట, మల్కపేట, గండిరామవరం, మచ్చుపహాడ్, బొమ్మకూర్‌లోని కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ కేవీ రామానుజా చారి, ఏపీఎం మదారపు రవి పరిశీలించారు. తడిసిన ధాన్యంను కొనుగోలు చేస్తామని రైతులు ఆందోళన చెందవద్దని వారు పేర్కొన్నారు.



కూలిన చెట్టును తొలగిస్తున్న ఎస్సై సృజన్‌కుమార్



ఎర్రగొల్లపహాడ్‌లో కూలిన పశువుల కొట్టం

## అకాల వర్షం, గాలిదుమారంతో కూలిన చెట్లు

దేవరుప్పుల, ఏప్రిల్ 20: మండల వ్యాప్తంగా ఆదివారం రాత్రి గాలి దుమారంతో వర్షం కురిసింది. దీంతో పలుచోట్ల చెట్లు కూలాయి. గ్రామాల్లో మక్క జొన్న, మునగ పంటకు నష్టం వాటిల్లింది. మామిడి తోటల్లో కాయలు నేలరాలాయి కోతకొచ్చే దశలో ఉన్న వరి దెబ్బతిని వడ్లు రాలిపోయాయి. మరోవైపు జనగామ-సూర్యాపేట రోడ్డుపై పలుచోట్ల చెట్లు విరి గిపడ్డాయి. దేవరుప్పుల, సింగరాజుపల్లి, కోలు కొండ, చినమడూరు, నీర్మాల సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. సింగరా జుపల్లి-నీర్మాల గ్రామాల మధ్య రోడ్లపై చెట్లు విరిగి పడ్డాయి. విద్యుత్ స్థంబాలు కూలాయి. కాగా పోలీ సులు ప్రధాన రహదారిపై కూలిన చెట్లను తొలగించి ట్రాఫిక్ సమస్య లేకుండా చూశారు.

**జనగామ రూరల్‌లో..**

జనగామ రూరల్ : మండలంలోని ఎర్రగొల్లపహా డ్‌లో ఆకాల వర్షంతోపాటు ఈదురుగాలులకు పశు వుల కొట్టం నేల కూలింది. గ్రామానికి చెందిన వజ్జ కుమార్‌కు చెందిన కొట్టం ధ్వంసం కావడంతోపాటు కొమురమ్మ, కనకయ్యకు గాయాలయ్యాయి. దీంతో రూ. 60 వేల నష్టం జరిగిందని బాధితుడు వాపో యాడు. ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నాడు.

## జిల్లాలో ఘనంగా ఈస్టర్ వేడుకలు

జనగామ చౌరస్తా, ఏప్రిల్ 20 : లోక రక్షకుడైన యేసు క్రీస్తు శిలువ వేసిన మూడో రోజున సమాధిలో నుంచి తిరిగి లేచాడని (పునరుత్థానం) క్రైస్తవులు నమ్ముతారు. దీనికి నిదర్శనంగా అత్యంత భక్తి, శ్రద్ధ లతో జరుపుకునే ఈస్టర్ పండుగ వేడుకలు ఆది వారం జిల్లాలో ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రం లోని ది అబంటెంట్ లైఫ్, ఉన్నపుర సెంటినరి బాప్టిస్ట్, జియాన్ చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థ నలు చేశారు. ప్రతి ఒక్కరూ ప్రేమ, శాంతి, కరుణ, క్షమా గుణంతో క్రీస్తు మార్గంలో పయనించాలని దైవ సేవకులు బోధించారు. ఈ కార్యక్రమంలో మత బోధకులు కే ఎం జాన్, జీ నర్సింగరావు, రవి కుమార్, నల్ల జాన్, ఫిలిప్, మోజెస్, కాలేబు, సంఘ పెద్దలు పసుల ఏబేల్, రాజ్ కుమార్, రాజరత్నం, బుచ్చయ్య, చంద్రయ్య, రత్నం, సుద్దాల కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.



జనగామ ఉన్నపుర బాప్టిస్ట్ చర్చిలో ప్రార్థన చేస్తున్న క్రైస్తవులు

**దేవరుప్పులలో..**

దేవరుప్పుల: మండలంలోని కడవెండి హోలీఫైర్ మినిస్ట్రీ చర్చిలో ఆదివారం ఈస్టర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాస్టర్ జాషువా నవమణి ఈస్టర్ పండుగ ప్రాముఖ్యతను క్రైస్తవులకు వివరిం చారు. అనంతరం కేక్ కట్ చేసి సంబు రాలు జరుపుకున్నారు. ఈ కార్యక్ర మంలో సంఘం సభ్యులు జేరిపోతుల శ్రీనివాస్, ప్రభాకర్, సోమ య్య, రాములు, సుధా కర్, భాస్కర్, పవన్‌కుమార్, విజయ్, కత్తుల సుధా కర్ పాల్గొన్నారు

**స్టేషన్‌ఘన్‌పూర్‌లో..**

స్టేషన్ ఘన్‌పూర్ : స్థానిక నిర్మల మాత ఆల యంలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిం చారు. దళిత కాలనీలో యువశక్తి యూత్ ఆధ్వ ర్యంలో ఫాదర్ కొలంబో విగ్రహం వద్ద కేక్ కట్ చేసి ఈస్టర్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో యువశక్తి యూత్ అధ్యక్షుడు వరుణ్, మాజీ సర్పంచ్ నీరటి ప్రభాకర్, మాజీ ఉప సర్పంచ్ సింగ పురం వెంకటయ్య, ఎస్ యాదగిరి, విజిత్, నివాస్, కరుణాసాగర్, నిశాంత్, టింకుల్, బబ్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నేత బబ్బూరి శ్రీకాంత్ గౌడ్

## నేడు పాలకుర్తిలో మెగా జాబ్ మేళా

పాలకుర్తి, ఏప్రిల్ 20: నియోజకవర్గ కేంద్రమైన పాలకుర్తిలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో తలపెట్టిన మేగా జాబ్‌మేళాను నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో ఈ నెల 21న జరిగే మేగా జాబ్‌మేళా ఏర్పాట్లను బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావుతో కలిసి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సహకారంతో పాలకుర్తి నియోజక వర్గానికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ నియోజక వర్గంలో పుట్టడం తన అదృష్టమన్నారు. జాబ్‌మేళాకు నియోజకవర్గంలోని నిరుద్యోగులు అధిక సం ఖ్యలో హాజరై సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పదవి ఉన్న లేకున్నా ప్రజా సేవ చేయడమే లక్ష్యమన్నారు. జాబ్‌మేళాకు 100కు పైగా కంపెనీలు వస్తున్నాయన్నారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, పీజీ, డిప్లొమా చదివి, 18ఏళ్లు పై బడిన యువతీ యువకులు దీనికి హాజరు కావాలన్నారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు కోతి ప్రవీణ్ గౌడ్, గడ్డం రాజు, మాచర్ల ఎల్లయ్య, బానోత్ మహేందర్, జోగు గోపీ, వడ్లకొండ వినయ్, శ్రీకాంత్ ఉన్నారు.

**జాబ్‌మేళాను నిరుద్యోగులు వినియోగించుకోవాలి**

పాలకుర్తిలో నేడు జరిగే జాబ్‌మేళాను నిరుద్యోగులు సద్వినియోగం చేసుకో వాలని బీఆర్‌ఎస్ సోషల్ మీడియా నియోజకవర్గ కో ఆర్డినేటర్ గర్వందుల మల్లేశ్, జోగు గోపీ అన్నారు. ఆదివారం బీఆర్‌ఎస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. జాబ్‌మేళాకు ముఖ్యఅతిథులుగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, బీఆర్‌ఎస్ నేత బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ హాజరవుతా మని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు కౌడగాని సుధాకర్, కడ్దూరి సంపత్, లకావత్ వెంకట్, సురేశ్‌నాయక్, బక్క నాగేశ్, సంపత్‌రెడ్డి, గ్యార సిద్ధులు, మోహిలి, అఖిల్, సైదులు, యాకయ్య పాల్గొన్నారు.



షూటింగ్ బాల్ క్రీడలకు ఎంపికైన క్రీడాకారులు

## షూటింగ్ బాల్ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

స్టేషన్ ఘన్‌పూర్, ఏప్రిల్ 20 : జిల్లా స్థాయి షూటింగ్ బాల్ క్రీడలకు సబ్ జూనియర్ స్థాయిలో క్రీడా కారుల ఎంపిక జరిగినట్లు షూటింగ్ బాల్ అసోయే షన్ ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్ తెలిపారు. ఆదివారం స్థానిక శ్రీనివాణి గురుకులంలో షూటింగ్ బాల్ పోటీలు నిర్వహించి జిల్లా స్థాయి క్రీడాకారులను ఎంపిక చేశారు. బాలురలో 12 మంది, బాలికలలో 12 మంది ఎంపికైనట్లు అన్నెపు కుమార్ తెలిపారు. వీరు ఈనెల 25 నుంచి 27 వరకు నారాయణపేట జిల్లా మక్తల్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో షూటింగ్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఇనుగాల యుగేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు దేవ్‌సింగ్, రాజిరెడ్డి, సాంబన్న, జిల్లా సహాయ కార్యదర్శులు కే అశోక్, సాంబరాజ్, అజయ్, ఎల్లారెడ్డి, నరేశ్, పీడీ రాజేం దర్, పీఈటీలు చందర్, సీహెచ్.సుధాకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## షూటింగ్ బాల్ పోటీలకు కూనూరు విద్యార్థులు

జఫర్‌గఢ్, ఏప్రిల్ 20 : మండలం లోని కూనూరు ప్రభుత్వ పాఠశాల విద్యా ర్థులు రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ షూ టింగ్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్ ఎం ఎండీ ఫర్వేజ్ తెలిపారు. 9వ తరగతి చదువుతున్న భరత్, సదాశివ స్టేషన్ ఘన్ పూర్ శ్రీ వాణి గురుకుల పాఠశాలలో జరి గిన జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారన్నారు. వీరిని హెచ్‌ఎం ఫర్వేజ్, పీడీ సాయి కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.



భరత్



సదాశివ

## హెడ్‌కానిస్టేబుల్, కానిస్టేబుల్ సస్పెన్షన్

తరిగొప్పుల, ఏప్రిల్ 20: అత్తాకోడలు కొట్టుకున్న వివాదంలో డబ్బులు డిమాండ్ చేసిన హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్‌ను వరంగల్ పోలీసు కమిషనర్ సన్ ప్రీత్‌సింగ్ సస్పెండ్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. మండల కేంద్రానికి చెందిన ఎదునూరి లచ్చవ్వ, ఎదునూరి మంజుల అత్తాకోడళ్లు. వీరు నల్లానీళ్ల విష యంలో ఈనెల 15న గొడవపడ్డారు. ఈ ఘటనలో లచ్చవ్వ తలకు గాయాల య్యాయి. దీంతో కోడలు ఎదునూరి మంజుల, ఆమె కుమారుడు ఎదునూరి నాగరాజుపై స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో హెడ్‌కానిస్టేబుల్ బాలాజీ, కానిస్టేబుల్ నునావత్ రాజు కలిసి ఎదునూరి నాగరాజును డబ్బులు డిమాండ్ చేశారు. వీరి సంభాషణను ఫోన్‌లో రికార్డు చేసిన నాగరాజు పోలీస్ కమిషనర్‌కు పంపించి చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో విచారణ చేప ట్టిన సీపీ డబ్బులు డిమాండ్ చేసినట్లు నిరార్థణ కావడంతో కానిస్టేబుళ్లను ఆది వారం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.



మెటీరియల్‌ను అందిస్తున్న శ్రీనివాస్

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

బచ్చన్నపేట, ఏప్రిల్ 20: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, దీనిపై విద్యార్థులు తల్లి దండ్రులు అవగాహన కలిగి ఉండాలని ఎంఈవో వెంకట్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఆలీంపూర్‌లో ఆదివారం పాఠశాల వార్షికోత్సవం నిర్వహించారు. వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్య బోధన చేయాలని సూచించారు. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో డిటిటల్ విద్య అందుబాటులోకి వచ్చిందన్నారు. విద్యార్థుల సౌకార్యర్థం బీరెడ్డి కోనారెడ్డి, స్మార్ట్ టీవీ, జొన్నల శ్రీనివాస్ రూ.2 లక్షల విలువైన ప్లే మెటిరియల్‌ను పాఠశాలకు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణలత, మాజీ ప్రజాప్రతినిధులు మసూద్, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## 20 క్వింటాళ్ల నల్లబెల్లం పట్టివేత

దేవరుప్పుల, ఏప్రిల్ 20: మండలంలోని సింగ రాజుపల్లి టోల్ గేట్ వద్ద ఆదివారం పోలీసుల తని ఖీల్లో నల్లబెల్లం పట్టుబ డింది. టాటా ఎస్ వాహ నం కనిపించగా పోలీసులు ఆపే ప్రయత్నం చేశారు. దీంతో వాహన డ్రైవర్ ఆపకుండా వేగంగా వెళ్లగా పోలీసులు వెంబడించి తనిఖీ చేశారు. దీంతో 20 క్వింటాళ్ల నల్లబెల్లం కనిపించింది. వెంటనే వాహనాన్ని పోలీ స్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై సృజన్‌కుమార్ తెలిపారు. నల్లబెల్లం తరలిస్తున్న వ్యక్తి తొర్రూరు పట్టణానికి చెందిన జాటోత్ నవీన్ అన్నా రు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు



నల్లబెల్లం వాహనాన్ని పట్టుకున్న పోలీసులు